సాక్షి సంగారెడ్డి

గురువారం । 12 । డిసెంబర్ । 2024



వీడని గ్రహణం

కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా నేటికీ పేద ప్రజల సొంతింటి కల తీరడం లేదు.


వివరాలు 12లో ▸



మార్కెట్ మేళా..

సెయింట్ మేరీస్ ప్రీ ప్రైమరీ విద్యార్థులు రైతు బజార్‌పై భారీ మార్కెట్ మేళా నిర్వహించగా ఆకట్టుకుంది.

వివరాలు 12లో ▸



జోరుగా జీరో దందా..

పత్తి కొనుగోళ్లు ప్రారంభమవగానే దళారులు దందాకు తెరలేపారు.

వివరాలు 13లో ▸

సర్కారీ గద్దలు..!

384 ఎకరాల ఎసరుకు యత్నం

సర్కారు భూములపై ప్రభుత్వ పెద్దల కన్ను పడింది. ఏకంగా 384 ఎకరాలకు ఎసరు పెట్టేందుకు యత్నిస్తున్నట్లు తెలిసింది. తమ చేతికి మట్టి అంటకుండా ఎకరా రూ.15కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను ప్లాట్లుగా మార్చి విక్రయించేస్తున్నారు.

- సుల్తాన్‌పూర్ సర్వే నంబర్ 30లో మొత్తం 722.20 ఎకరాలు
- ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్న వైనం
- కొంతమంది ప్రజాప్రతినిధుల ప్రమేయం
- నోరు మెదపని రెవెన్యూ అధికారులు
- ఎకరా విలువ రూ.15 కోట్లు...
- ఒక ప్లాట్ రూ.10 లక్షలకు విక్రయం
- సుల్తాన్‌పూర్‌లో భూబకాసురులు

పటాన్‌చెరు:

సర్కారు భూములపై ప్రభుత్వ పెద్దల కన్ను పడింది. ఏకంగా 384 ఎకరాలకు ఎసరు పెట్టేందుకు యత్నిస్తున్నట్లు తెలిసింది. తమ చేతికి మట్టి అంటకుండా ఎకరా రూ.15కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను ప్లాట్లుగా మార్చి విక్రయించేస్తున్నారు. ఒక కీలక ప్రజాప్రతినిధి జోక్యంతో రెవెన్యూ అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సర్కారు భూముల దందా వ్యవహారంలో నలుగురు కీలక ప్రజాప్రతినిధులు భాగస్వాములున్నారని ఆరోపణలున్నాయి. కొన్ని భూములపై హైకోర్టులో కేసులు పెండింగ్‌లో ఉన్నా యథేచ్ఛగా ప్లాట్లుగా మార్చి అమ్మేస్తున్నారు.

హైదరాబాద్ శివారు ప్రాంతం పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ పరిధిలో మెడికల్ డివైజెస్ పార్కు సమీపంలోని సర్వే నంబర్ 30లో భూమి 722.20 ఎకరాల భూమి ఉంది. వీటిపై హైకోర్టులో రెండు కేసులు పెండింగ్‌లో ఉన్నా ప్లాట్ల దందా ఆగడం లేదు. 150 అడుగుల విస్తీర్ణంలో ఒక ప్లాటును రూ.10 లక్షలకు విక్రయిస్తున్నారు. ఎలాంటి లేఔట్ లేదు. పార్కు జాగాలు లేవు. అంటే ఎకరా విస్తీర్ణంలో 20 ప్లాట్లు చొప్పున విక్రయిస్తున్నారు. ఈ వ్యాపారం విలువ రూ.4 వేల కోట్లు ఉంటుందని అంచనా. ఈ మొత్తం వ్యవహారానికి కొంతమంది కీలక ప్రజాప్రతినిధులు వాటాదార్లుగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఓ కీలక ప్రజాప్రతినిధి కుమారుడు ఆ భూములను కొనుగోలు చేస్తున్నారని చెబుతున్నారు. కాగా, అమీన్‌పూర్ రెవెన్యూ మండల పరిధిలో సుల్తాన్‌పూర్, బొమ్మకుంట రెవెన్యూ గ్రామాల పరిధిలో సర్వే నంబర్ 30లో 722.20 ఎకరాల భూమి ఉంది. నిజాం కాలంలో ఎండీ ఫరీదుద్దీన్ పేరుతో ఇనామ్ భూమిగా ఉంది. కానీ ఆయన ఏ రోజు ఆ భూమిని సాగు చేయలేదు. సర్వే నంబర్ 30 పరిధిలో 83.20 ఎకరాల శిఖం భూమి ఉంది. ఇంకా కొండలు, మైదానాలు పడావు భూములు 384 ఎకరాలున్నాయి. గ్రామ పరిధిలో 6.08 ఎకరాలు, శ్మశానం కోసం 0.17 ఎకరాలు, రోడ్లు 6.08 ఎకరాలు, రైతులు సాగులో ఉన్న భూమి 242.07 ఎకరాలుగా ఉంది. అంటే మొత్తం భూమిలో సాగులో ఉంది 242.07 ఎకరాలుగా ఉంది. మిగతా 480.13 ఎకరాల భూమి సాగుకు అనుకూలంగా లేవు. మిగతా భూములు ప్రస్తుతం ఎవరి అధీనంలోను లేవు. కాగా, 1954–55 రెవెన్యూ రికార్డులో ఇనామ్‌దార్ల పేరుతో ఎలాంటి రికార్డులు లేవు. కేవలం కొందరు గ్రామస్తులు సాగు చేస్తున్న వారి వివరాలు మాత్రమే ఉన్నాయి.



అక్రమాలకు రెవెన్యూ శాఖ కారణమా!

సుల్తాన్‌పూర్ ఇనామ్ భూములుగా చెబుతున్న భూముల్లో స్థానికంగా ఉంటున్న పేదలు సాగు చేసుకుంటుండగా అప్పట్లో రెవెన్యూ శాఖ అధికారులు తమ మెజిస్టీరియల్ అధికారాలతో అక్రమ ఓఆర్సీలు ఇచ్చారు. కొందరు రైతులకు అప్పటి ఆర్డీవో 1986లో 432.25 ఎకరాలు, 1987లో 83.27 ఎకరాలకు ఆక్యూపేషన్ రైట్ సర్టిఫికెట్లు ఇచ్చారు. వారు ఆ భూమిని నారాయణరావుకు, రాజన్న లోహాడే, చాయ లోహాడేలకు విక్రయించారు. వివాదాస్పద రియల్ ఎస్టేట్ వ్యాపారి నారాయణరావు వ్యవహారంపై అసెంబ్లీలో హౌజ్‌కమిటీ ఏర్పాటు కాగా అప్పట్లో ఆ కమిటీ సూచనల మేరకు సుల్తాన్‌పూర్ ఓఆర్సీ వ్యవహారాన్ని తేల్చాలని 1993లో సీసీఎల్ఏగా ఉన్న మహంతికి అప్పగించారు. ఆయన అవి తప్పుడు ఓఆర్సీలని తేల్చేశారు. మహంతి సూచనల మేరకు 1984లో అప్పటి జిల్లా జాయింట్ కలెక్టర్ 432.25 ఎకరాలకు సంబంధించిన భూముల ఓఆర్సీ సర్టిఫికెట్లను రద్దు చేశారు. కానీ 83.27 ఎకరాల భూమికి సంబంధించిన ఓఆర్సీలను మాత్రం కొనసాగించారు.

పట్టించుకోని రెవెన్యూ అధికారులు

వివాదాస్పద భూముల్లో వెంచర్ వేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేసినా రెవెన్యూ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. కొండలపై రాత్రింబవళ్లు జేసీబీలతో మట్టి పోసి రోడ్లు వేసినా స్పందన లేదు. విచిత్రం ఏమిటంటే అదే సర్వే నంబర్‌లోని భూమిలో తాజాగా బై నంబర్లు ఉన్న భూములకు రిజిస్ట్రేషన్లు కూడా చేశారు. అక్రమ ఓఆర్సీ పేర్లతో క్రయవిక్రయాలు జరుగుతున్నా రెవెన్యూ అధికారులు నోరుమెదపడం లేదు.

వినాశనమే..

ఈ భూ వ్యవహారాన్ని రామచంద్రాపురానికి చెందిన అధికార పార్టీకి చెందిన స్థానిక నేత కీలక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకవెళ్లి క్రయవిక్రయాలకు ప్లాన్ వేశారని ఆ పార్టీకి చెందిన నేతలే చెబుతున్నారు. కీలక ప్రజాప్రతినిధులకు నగదు రూపంలో లబ్ధి చేకూర్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారని సమాచారం. వివాదాస్పద ప్రభుత్వ భూమిలో ఓ మసీదును కూడా నిర్మించారు. అలాగే ఆ భూములకు విద్యుత్ శాఖ విద్యుత్ సరఫరా కూడా చేస్తున్నారు. అక్రమ వెంచర్‌కు విద్యుత్ కనెక్షన్లు కూడా ఆగమేఘాల మీద మంజూరు చేశారు.

హైకోర్టులో కేసులు

సుల్తాన్‌పూర్‌లో ప్రభుత్వభూమిలో వెంచర్

రెవెన్యూ అధికారుల ఉత్తర్వులపై ఎస్ వినోద్ కుమార్, మరో తొమ్మిది మంది హైకోర్టులో 2001లో కేసు వేశారు. మొత్తం 432.25 ఎకరాలకు తమకు పట్టా ఇవ్వాలని తాము ఆ భూమిని కొనుగోలు చేశామని చెబుతూ కేసు వేశారు. డబ్ల్యూపీ 23718/01 నంబర్ తో హైకోర్టులో అది నేటికీ పెండింగ్‌లో ఉంది. రాజన లోహాడే, ఛాయ లోహాడే సతీమణీ 96.20 ఎకరాలు తమకు ఇవ్వాలంటూ డబ్ల్యూపీ నంబర్‌తో 23843/01 మరో కేసు వేశారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తదితరులు

గడువులోగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి

కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి జోన్: గడువులోగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని, ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్‌తోపాటు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 3.17 లక్షల కుటుంబాలు దరఖాస్తులు చేసుకున్నాయని మంత్రి దృష్టికి తెచ్చారు. ఇప్పటికే జిల్లాలో సర్వేయర్లను ఏర్పాటు చేసి కుటుంబాల వివరాలను సేకరిస్తున్నట్లు వివరించారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో ఒక వార్డులో ప్రయోగాత్మకంగా సర్వే కూడా జరిగిందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలలో గ్రేటర్ హైదరాబాద్ పరిధి పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో సర్వేయర్లను అదనంగా నియమించినట్లు వెల్లడించారు. మొబైల్ యాప్‌లో ఫొటోలను పీడీఎఫ్ మోడ్‌లో అప్లోడ్ చేయడానికి కొంత ఎక్కువ సమయం పడుతున్నందున, దానిని జేపీఈజీ మోడ్‌లో మార్చితే బాగుంటుందని కలెక్టర్ తెలపటంతో ఈ మేరకు మొబైల్ ఆప్ అప్లికేషన్లో మార్పులు చేయిస్తామని మంత్రి చెప్పారు. గ్రూప్ 2 పరీక్షా ఏర్పాట్లపై వివరిస్తూ ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలో మొత్తం 15,218 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, 41 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, అదనపు ఎస్పీ సంజీవ్‌రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేయండి

జలమండలి సమీక్షలో ఎమ్మెల్యే



సమీక్షలో జలమండలి అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: జలమండలి ఆధ్వర్యంలో ఓఆర్ఆర్ ఫేజ్–2 పరిధిలో చేపడుతున్న రిజర్వాయర్ల పనులను త్వరితగతిన పూర్తిచేసి, ప్రతీ ఇంటికి రక్షిత మంచినీరు అందించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జల మండలి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. మూడు మున్సిపాలిటీల పరిధిలో జలమండలి ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల ప్రగతిని ఎమ్మెల్యేకు వివరించారు. ప్రధానంగా బొల్లారం, బీరంగూడ, అమీన్‌పూర్, తెల్లాపూర్ పరిధిలో రిజర్వాయర్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. రాబోయే 15 రోజుల్లో పంపింగ్ పనులు సైతం పూర్తి చేసి నీటిని విడుదల చేసేందుకు ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. మూడు మున్సిపాలిటీల పరిధిలో ప్రతీ ఇంటికి రక్షిత మంచినీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. కాలుష్య జలాలతో ఇబ్బంది పడుతున్న బొల్లారం మున్సిపల్ పరిధిలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. పైపులైన్ల లీకేజీ విషయంలో త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో జలమండలి జీఎం సుబ్బారాయుడు, డీజీఎంలు చంద్రశేఖర్, శివకుమార్, ఏఈలు ప్రవీణ్, పూర్ణేశ్వరి, శ్రీనివాస్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్



నారాయణ

నారాయణఖేడ్: ఖేడ్ ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల అర్థశాస్త్రం అధ్యాపకుడిగా పని చేస్తున్న జి.నారాయణకు ప్రఖ్యాత జగదీష్ ప్రసాద్ జబర్మల్ టిబ్రేవాల యూనివర్శిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. 'తెలంగాణలో సూక్ష్మ విత్తం– పనితీరు– సంగారెడ్డి జిల్లాపై సమీక్ష' అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను ఈ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. రాయికోడ్ మండలం హుస్నాబాద్‌కు చెందిన నారాయణ 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏపీపీఎస్సీ ద్వారా కేవలం ఎనిమిది డిగ్రీ అధ్యాపక పోస్టులకు నిర్వహించిన పరీక్షలో ఎంపికై మొదట కర్నూలు జిల్లాలో పనిచేశారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణకు బదిలీ అయ్యి ప్రస్తుతం ఖేడ్‌లో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. డాక్టరేట్ పొందినందుకుగాను నారాయణను కళాశాల ప్రిన్సిపాల్, తోటి అధ్యాపకులతోపాటు బోధనేతర సిబ్బంది అభినందించారు.

ఐఐటీహెచ్‌లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

సాక్షిప్రతినిధి, సంగారెడ్డి : వ్యవసాయ రంగానికి సంబంధించిన సాంకేతికతలో నూతన ఆవిష్కరణలే లక్ష్యంగా హైదరాబాద్ ఐఐటీలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ బుధవారం ప్రారంభమైంది. వ్యవసాయ ఉత్పత్తులకు, మార్కెటింగ్ సదుపాయాలకు సంబంధించిన మొబైల్ యాప్, పంటలను ఆశించే చీడపీడలను ముందుగానే గుర్తించే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ, అధిక దిగుబడులు సాధించేలా ఎరువుల వినియోగం తదితర అంశాలపై ఈ హ్యాకథాన్ చేపట్టారు. దేశవ్యాప్తంగా 51 కేంద్రాల్లో చేపట్టిన ఈ హ్యాకథాన్‌కు ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లు వర్చువల్‌గా హాజరయ్యారని ఐఐటీహెచ్ వర్గాలు బుధవారం ఓ ప్రకటనలో తెలిపాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎన్ఏఆర్ఎం డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ...గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకన్నారు. ఆధునిక సాంకేతికత, నూతన ఆవిష్కరణల ఫలాలు వ్యవసాయ రంగానికి అందితేనే వికసిత భారత్ కల సాధ్యమవుతుందని తెలిపారు. ఇందుకు యువత ప్రేరేపితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ సైన్స్ ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస్‌దేశాయ్, ఐఐటీహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ హ్యాకథాన్ గురువారం సాయంత్రం వరకు కొనసాగుతుందని ఐఐటీహెచ్ వర్గాలు తెలిపాయి.



ఐఐటీహెచ్‌లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ నిర్వహిస్తున్న దృశ్యం

ఆ పనులు పునఃప్రారంభించాలి

మాజీమంత్రి హరీశ్‌రావు డిమాండ్

సంగారెడ్డి జోన్: గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని, వెంటనే ఆ పనులను పునఃప్రారంభించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, నాయకులతో కలసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి 9 అంశాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సంగారెడ్డి, నారాయణఖేడ్, అందోల్, జహీరాబాద్ ప్రాంతాల్లోని రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు బసవేశ్వర, సంగమేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్‌ను ప్రారంభించారన్నారు. ప్రస్తుతం ఆ పనులు నిలిపివేశారని యుద్ధప్రాతిపదికన ప్రారంభించి సాగునీరు అందించాలని కోరినట్లు తెలిపారు. జిల్లాలోని రైతులకు రుణమాఫీ డబ్బులు తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని 1,073 చెరువులు, కుంటలలో ఉచితంగా చేపపిల్లలను వదలాల్సి ఉండగా కేవలం 79 చెరువులు, కుంటలలోనే చేపపిల్లలు వదిలారని చెప్పారు. చెరువులు, నీటి కుంటలలో పూర్తిగా చేపపిల్లలను వదలాలన్నారు. రెండో విడత గొర్రె పిల్లలను పంపిణీ చేయాలన్నారు. సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గాలలో ఎస్‌డీఫ్, ఎమ్ఆర్ఆర్ ద్వారా మంజూరు చేసిన పనులు రద్దు చేశారని, వాటిని తిరిగి పునః ప్రారంభించాలని కోరారు. సంగారెడ్డి, సదాశివపేటలో వెజ్, నాన్ మార్కెట్ నిలిచిపోయిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, నాయకులు మామిళ్ల రాజేందర్, మనోహర్‌గౌడ్, కొండల్‌రెడ్డి, మందుల వరలక్ష్మి, నాగరాజుగౌడ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, తదితరులు

మాదక ద్రవ్యాలపై పటిష్ట నిఘా

నారాయణఖేడ్: జిల్లాలో ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకుంటున్నా, గంజాయిసాగు, అక్రమ రవాణాపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి నిరోధించాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేశ్ సూచించారు. నారాయణఖేడ్ డివిజన్ కార్యాలయంలో బుధవారం డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు, ట్రైనీ ఎస్ఐలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలు కూడా మాదకద్రవ్యాలు, గంజాయిపై సమాచారం అందిస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఎస్–నాబ్ (సంగారెడ్డి జిల్లా నార్కోటిక్ అనాలిసిస్ బ్రాంచ్) నంబరు 8712656777 కు కాల్ చేసి గానీ వాట్సాప్ ద్వారా గానీ సమాచారం అందించాలని సూచించారు. పోలీసు సిబ్బంది దూర ప్రాంతాలనుంచి ప్రయాణాలు చేయకుండా తాము విధులు నిర్వర్తిస్తున్న హెడ్‌క్వార్టర్‌లోనే 24గంటల పాటు అందుబాటులో ఉండాలన్నారు. ఈనెల 14న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌లో సబ్‌డివిజన్ నుంచి వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ కుదిరేలా చూడాలని ఎస్‌హెచ్‌వోలకు సూచించారు.

సందేహాలు నివృతి చేసుకోండి

శిక్షణలో ఉన్న ట్రైనీ ఎస్ఐలు ప్రాథమిక శిక్షణలో ప్రతీ విషయాన్ని ప్రాక్టికల్‌గా దగ్గరుండి చూసి నేర్చుకోవాలని ఎస్పీ సూచించారు. ఏ కేసులో ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలనే అంశాలను సీనియర్ అధికారుల నుంచి ప్రత్యక్షంగా చూసి నేర్చుకోవాలని తెలిపారు. ఎలాంటి సందేహాలు ఉన్నా అనుభవజ్ఞులైన సీనియర్ అధికారులను అడిగి తెలుసుకోవాలని, అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ సమర్థవంతంగా శిక్షణను పూర్తి చేసుకోవాలన్నారు.

చెక్ పోస్ట్ నిర్మాణం పరిశీలించిన ఎస్పీ

నాగల్ గిద్ద మండలం మోర్గి చెక్‌పోస్ట్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ చెక్‌పోస్ట్ భవనాన్ని సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేశ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. భవన నిర్మాణంకు సంబంధించిన సలహాలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ సాయిలు పాల్గొన్నారు. నారాయణఖేడ్ సర్కిల్ కార్యాలయాన్ని సైతం ఎస్పీ పరిశీలించి సర్కిల్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలతో సమీక్ష నిర్వహించారు.



నాగల్‌గిద్ద అవుట్ పోస్టు పరిశీలిస్తున్న ఎస్పీ రూపేశ్

విద్యార్థి దశలో పదో తరగతి కీలకం

ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్



విజేతలుగా నిలిచిన విద్యార్థులతో మనోజ్

సంగారెడ్డి ఎడ్యుకేషన్: పదో తరగతి అనేది విద్యార్థి దశలో చాలా కీలకమైనదని ఇక్కడ సరైన మార్గంలో వెళ్లినట్లయితే జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్ పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని సైన్స్ కేంద్రంలో గణిత ప్రతిభా పరీక్ష జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన ట్రైనీ కలెక్టర్ మనోజ్ మాట్లాడుతూ...జీవితంలో ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం నిర్దేశం చేసుకుని దానివైపుగా ప్రయత్నం చేస్తే లక్ష్యం చేరుకుంటారన్నారు. మేథమేటిక్స్ అనేది జీవితంలో మనిషికి కచ్చితత్వాన్ని, వేగంగా ఆలోచించే మేధస్సును, క్రమశిక్షణను అలవరస్తుందని తెలిపారు. మేథమేటిక్స్ ఉపాధ్యాయులందరూ విద్యార్థులను ఈ రకంగా టాలెంట్‌టెస్ట్ నిర్వహిస్తూ గణితం పట్ల ఉండేటువంటి భయాన్ని పోగొడుతూ గణితం పట్ల ఇష్టాన్ని, ప్రేరణను కలిగించే కార్యక్రమాలు చేయడం అభినందించదగ్గ విషయమని చెప్పారు. ఇక్కడ వరకు వచ్చిన మీరందరూ కూడా సంగారెడ్డి జిల్లా ఆణిముత్యాలని విద్యార్థులను ప్రశంసించారు. వీలైతే శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్రపై తీసిన చిత్రం 'ఏ మ్యాన్ హూ నోస్ ఇన్ఫినిటీ'సినిమాను చూపించాలని కోరారు. ఈ పరీక్షలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.



భగవద్గీత అందుకున్న టీచర్లు, విద్యార్థులు

విద్యార్థులకు భగవద్గీత పంపిణీ

నారాయణఖేడ్: గీతాజయంతిని పురస్కరించుకుని బుధవారం శివశక్తి సంస్థ ఆధ్వర్యంలో ఖేడ్ పట్టణంలోని విజ్ఞాన్ టాలెంట్ స్కూల్‌లో ఉపాధ్యాయులు విద్యార్థులకు భగవద్గీతను పంపిణీ చేశారు. ప్రతీ హిందువు విధిగా భగవద్గీత పఠనం చేయాలని శివశక్తి ఖేడ్ డివిజన్ ఇన్‌చార్జ్ శివాజీ ఈ సందర్భంగా కోరారు. కరస్పాండెంట్ సురేశ్‌గౌడ్, ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, సంస్థ బాధ్యులు అఖిల్ పాల్గొన్నారు.

చుట్టపుచూపుగా ఎంఎంటీఎస్

అస్తవ్యస్తంగా ప్రజా రవాణా

- రోడ్డు వెడల్పు పనులతో తప్పని ఇబ్బందులు
- ఎంఎంటీఎస్ సర్వీస్‌లను పెంచాలంటున్న స్థానికులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ట్రాఫిక్ సమస్యలతో నిత్యం జిల్లావాసులకు సకాలంలో గమ్యానికి చేరలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పటాన్‌చెరు, రామచంద్రాపురం, అశోక్‌నగర్, లింగంపల్లి చౌరస్తాలో నిత్యం ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారులు, ప్రయాణికులకు నరకయాతన పడుతున్నారు. దాంతో హైదరాబాద్ నగరానికి వెళ్లేందుకు రామచంద్రాపురం నుంచి ఎంఎంటీఎస్ రైలు సర్వీస్‌లను పెంచాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రామచంద్రాపురం పట్టణంలోని రైల్వేస్టేషన్ జాతీయరహదారిని అనుకుని ఉండటంతో జిల్లా వాసులు ఎంఎంటీఎస్ రైలు సేవలను ఉపయోగించుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

అస్తవ్యస్తంగా ప్రజారవాణా వ్యవస్థ...

జిల్లా వాసులు హైదరాబాద్ నగరానికి వెళ్లాలంటే పటాన్‌చెరు, రామచంద్రాపురం మీదగా వెళ్లాల్సి ఉంటుంది. ఉదయం, సాయంత్ర సమయంలో బస్సులు, వాహనాలు లింగంపల్లి, పటాన్‌చెరులో నిత్యం గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లో ఉండిపోవాల్సిన పరిస్థితి నేలకొంది. దాంతో ప్రయాణికులు సకాలంలో గమ్యానికి చేరుకోలేకపోతున్నారు. అత్యవసర సేవలు అందించే అంబులెన్స్‌లు సైతం ట్రాఫిక్ చిక్కులు తప్పడంలేదు. దాంతో ఎంఎంటీఎస్ రైలు సర్వీసులను ఉపయోగించుకుందామంటే లింగంపల్లి రైల్వేస్టేషన్‌కు సైతం ఈ ట్రాఫిక్ నుంచే వెళ్లవాల్సిన పరిస్థితి నెలకొంది.

తప్పని ఇబ్బందులు

రామచంద్రాపురం పట్టణంలో రైల్వేస్టేషన్ ఉన్నప్పటికీ ప్రజలకు ఎలాంటి ఉపయోగంలేదు. ట్రాఫిక్‌ను తప్పించుకునేందుకు జిల్లా, స్థానిక ప్రజలు హైదరాబాద్ నగరానికి వెళ్లేందుకు ఎంఎంటీఎస్ రైలును ఉపయోగించుకుందామన్న ఇక్కడి నుంచి ఎంఎంటీఎస్ రైలు సర్వీసులు లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. రామచంద్రాపురం, బీడీఎల్ కాలనీ, తెల్లాపూర్‌లో రైల్వేస్టేషన్‌లు అలంకారప్రాయంగా మారాయి. ఈస్టేషన్‌లను ఎంఎంటీఎస్ రైలుకు పార్కింగ్‌గా వాడుకోవడం విశేషం. రామచంద్రాపురం నుంచి 5కిలోమీటర్ల దూరంలోని లింగంపల్లి రైల్వేస్టేషన్‌కు వెళ్లి ఎంఎంటీఎస్ రైలు ఎక్కుదామనుకున్నా అక్కడి వెళ్లేందుకు ట్రాఫిక్‌లో కనీసం 20నిమిషాల సమయం పడుతుంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఎంఎంటీఎస్ సర్వీస్‌లను పెంచండి

ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు రామచంద్రాపురం నుంచి ఎంఎంటీఎస్ రైలు సర్వీస్‌లను పెంచాలని జిల్లా వాసులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రామచంద్రాపురంలోని రైల్వే స్టేషన్ జాతీయరహదారిని ఆనుకుని ఉండటం వలన ఎంఎంటీఎస్ సర్వీసులు పెరిగితే ట్రాఫిక్ సమస్యలు లేకుండా సకాలంలో గమ్యానికి చేరుకోవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

రోజూ తిప్పలే..

రోడ్డు మార్గంలో హైదరాబాద్‌కు వెళ్లాలంటే ట్రాఫిక్ సమస్య తప్పడంలేదు. సకాలంలో గమ్యానికి చేరుకునే ప్రజారవాణ వ్యవస్థ లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు సకాలంలో వారి గమ్యానికి చేరేవిధంగా రవాణా వ్యవస్థను ప్రభుత్వం అభివృద్ధి చేయాలి.

ఎండీ. అరఫ్, కార్మికుడు



రామచంద్రాపురంలో అగిన ఎంఎంటీఎస్ రైలు

జిల్లా వాసులకు ఉపయోగం



రామచంద్రాపురం పట్టణంలో రైల్వేస్టేషన్ ఉన్నప్పటికి ప్రజలకు ఏలాంటి ఉపయోగంలేదు. ఎంఎంటీఎస్ సర్వీస్‌లను పెంచాలని కోరుతున్న ఎవరు పట్టించుకోవడంలేదు. ఈరైల్వే స్టేషన్ జాతీయరహదారిని ఆనుకోని ఉండటం తో ఎంఎంటీఎస్ సర్వీస్‌లను పెంచడం వలన జిల్లా వాసులు రైల్వే సేవలను ఉపయోగించుకుంటారు.

– కుమార్, ఉద్యోగి, రామచంద్రాపురం

అధికారుల దృష్టికి తీసుకువెళ్లాను



రామచంద్రాపురం పట్టణంలోని లింగంపల్లి చౌరస్తాలో నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరాను. రామచంద్రాపురం నుంచి ఎంఎంటీఎస్ రైలు సర్వీసులను పెంచాలని గతంలో అనేకమార్లు రైల్వే ఉన్నత అధికారులను కలసి విజ్ఞప్తి చేశాను.

గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్యే

సాక్షి సంగారెడ్డి

గురువారం । 12 । డిసెంబర్ । 2024



వీడని గ్రహణం

కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా నేటికీ పేద ప్రజల సొంతింటి కల తీరడం లేదు. వివరాలు 12లో ▸



మార్కెట్ మేళా..

సెయింట్ మేరీస్ ప్రీ ప్రైమరీ విద్యార్థులు రైతు బజార్‌పై భారీ మార్కెట్ మేళా నిర్వహించగా ఆకట్టుకుంది. వివరాలు 12లో ▸



జోరుగా జీరో దందా..

పత్తి కొనుగోళ్లు ప్రారంభమవగానే దళారులు దందాకు తెరలేపారు.

వివరాలు 13లో ▸

న్యూస్‌రీల్

పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేయండి

జలమండలి సమీక్షలో ఎమ్మెల్యే



సమీక్షలో జలమండలి అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: జలమండలి ఆధ్వర్యంలో ఓఆర్ ఆర్ ఫెజ్–2 పరిధిలో చేపడుతున్న రిజర్వాయర్ల పనులను త్వరితగతిన పూర్తిచేసి, ప్రతీ ఇంటికి రక్షిత మంచినీరు అందించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జల మండలి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. మూడు మున్సిపాలిటీల పరిధిలో జలమండలి ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల ప్రగతిని ఎమ్మెల్యేకు వివరించారు. ప్రధానంగా బొల్లారం, బీరంగూడ, అమీన్‌పూర్, తెల్లాపూర్ పరిధిలో రిజర్వాయర్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. రాబోయే 15 రోజుల్లో పంపింగ్ పనులు సైతం పూర్తి చేసి నీటిని విడుదల చేసేందుకు ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. మూడు మున్సిపాలిటీల పరిధిలో ప్రతీ ఇంటికి రక్షిత మంచినీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. కాలుష్య జలాలతో ఇబ్బంది పడుతున్న బొల్లారం మున్సిపల్ పరిధిలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. పైపులైన్ల లీకేజీ విషయంలో త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో జలమండలి జీఎం సుబ్బారాయుడు, డీజీఎంలు చంద్రశేఖర్, శివకుమార్, ఏఈలు ప్రవీణ్, పూర్ణేశ్వరి, శ్రీనివాస్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్



నారాయణ

నారాయణఖేడ్:ఖేడ్ ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల అర్థ శాస్త్రం అధ్యాపకుడిగా పని చేస్తున్న జి.నారాయణకు ప్రఖ్యాత జగదీష్ ప్రసాద్ జబర్మల్ టిబ్రేవాల యూనివర్శిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. 'తెలంగాణలో సూక్ష్మ విత్తం– పనితీరు– సంగారెడ్డి జిల్లాపై సమీక్ష'అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను ఈ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. రాయికోడ్ మండలం హుస్నాబాద్‌కు చెందిన నారాయణ 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏపీపీఎస్సీ ద్వారా కేవలం ఎనిమిది డిగ్రీ అధ్యాపక పోస్టులకు నిర్వహించిన పరీక్షలో ఎంపికై మొదట కర్నూలు జిల్లాలో పనిచేశారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణాకు బదిలీ అయ్యి ప్రస్తుతం ఖేడ్‌లో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. డాక్టరేట్ పొందినందుకుగాను నారాయణను కళాశాల ప్రిన్సిపాల్, తోటి అధ్యాపకులతోపాటు బోధనేతర సిబ్బంది అభినందించారు.

విద్యార్థి దశలో పదో తరగతి కీలకం

ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్

సంగారెడ్డి ఎడ్యుకేషన్: పదో తరగతి అనేది విద్యార్థి దశలో చాలా కీలకమైనదని ఇక్కడ సరైన మార్గంలో వెళ్లినట్లయితే జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్ పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని సైన్స్ కేంద్రంలో గణిత ప్రతిభా పరీక్ష జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన ట్రైనీ కలెక్టర్ మనోజ్ మాట్లాడుతూ...జీవితంలో ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం నిర్దేశం చేసుకుని దానివైపుగా ప్రయత్నం చేస్తే లక్ష్యం చేరుకుంటారన్నారు. మేథమేటిక్స్ అనేది జీవితంలో మనిషికి కచ్చితత్వాన్ని, వేగంగా ఆలోచించే మేధస్సును, క్రమశిక్షణను అలవరస్తుందని తెలిపారు. మేథమేటిక్స్ ఉపాధ్యాయులందరూ విద్యార్థులను ఈ రకంగా టాలెంట్‌టెస్ట్ నిర్వహిస్తూ గణితం పట్ల ఉండేటువంటి భయాన్ని పోగొడుతూ గణితం పట్ల ఇష్టాన్ని, ప్రేరణను కలిగించే కార్యక్రమాలు చేయడం అభినందించదగ్గ విషయమని చెప్పారు. ఇక్కడ వరకు వచ్చిన మీరందరూ కూడా సంగారెడ్డి జిల్లా ఆణిముత్యాలని విద్యార్థులను ప్రశంసించారు. వీలైతే శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్రపై తీసిన చిత్రం 'ఏ మ్యాన్ హూ నోస్ ఇన్ఫినిటీ' సినిమాను చూపించాలని కోరారు. ఈ పరీక్షలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.



విజేతలుగా నిలిచిన విద్యార్థులతో మనోజ్

సర్కారీ గద్దలు...!

384 ఎకరాలకు ఎసరు


సర్కారు భూములపై ప్రభుత్వ పెద్దల కన్ను పడింది. ఏకంగా 384 ఎకరాలకు ఎసరు పెట్టేందుకు యత్నిస్తున్నట్లు తెలిసింది. తమ చేతికి మట్టి అంటకుండా ఎకరా రూ.15కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను ప్లాట్లుగా మార్చి విక్రయించేస్తున్నారు.

- సుల్తాన్‌పూర్ సర్వే నంబర్ 30లో మొత్తం 722.20 ఎకరాలు
- ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్న వైనం
- కొంతమంది ప్రజాప్రతినిధుల ప్రమేయం
- నోరు మెదపని రెవెన్యూ అధికారులు
- ఎకరా విలువ రూ.15 కోట్లు...
- ఒక ప్లాట్ రూ.10 లక్షలకు విక్రయం
- సుల్తాన్‌పూర్‌లో భూబాగోతం

వాగుల డేవిడ్ రాజ్, పటాన్‌చెరు

సర్కారు భూములపై ప్రభుత్వ పెద్దల కన్ను పడింది. ఏకంగా 384 ఎకరాలకు ఎసరు పెట్టేందుకు యత్నిస్తున్నట్లు తెలిసింది. తమ చేతికి మట్టి అంటకుండా ఎకరా రూ.15కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను ప్లాట్లుగా మార్చి విక్రయించేస్తున్నారు. ఒక కీలక ప్రజాప్రతినిధి జోక్యంతో రెవెన్యూ అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సర్కారు భూముల దందా వ్యవహారంలో నలుగురు కీలక ప్రజాప్రతినిధులు భాగస్వాములున్నారని ఆరోపణలున్నాయి. కొన్ని భూములపై హైకోర్టులో కేసులు పెండింగ్‌లో ఉన్నా యథేచ్ఛగా ప్లాట్లుగా మార్చి అమ్మేస్తున్నారు.

హైదరాబాద్ శివారు ప్రాంతం పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ పరిధిలో మెడికల్ డివైజెస్ పార్కు సమీపంలోని సర్వే నంబర్ 30లో భూమి 722.20 ఎకరాల భూమి ఉంది. వీటిపై హైకోర్టులో రెండు కేసులు పెండింగ్‌లో ఉన్నా ప్లాట్ల దందా ఆగడం లేదు. 150 అడుగుల విస్తీర్ణంలో ఒక ప్లాటును రూ.10 లక్షలకు విక్రయిస్తున్నారు. ఎలాంటి లేఔట్ లేదు. పార్కు జాగాలు లేవు. అంటే ఎకరా విస్తీర్ణంలో 20 ప్లాట్లు చొప్పున విక్రయిస్తున్నారు. ఈ వ్యాపారం విలువ రూ.4 వేల కోట్లు ఉంటుందని అంచనా. ఈ మొత్తం వ్యవహారానికి కొంతమంది కీలక ప్రజాప్రతినిధులు వాటాదార్లుగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఓ కీలక ప్రజాప్రతినిధి కుమారుడు ఆ భూములను కొనుగోలు చేస్తున్నారని చెబుతున్నారు. కాగా, అమీన్‌పూర్ రెవెన్యూ మండల పరిధిలో సుల్తాన్‌పూర్, బొమ్మన్‌కుంట రెవెన్యూ గ్రామాల పరిధిలో సర్వే నంబర్ 30లో 722.20 ఎకరాల భూమి ఉంది. నిజాం కాలంలో ఎండీ ఫరీదుద్దీన్ పేరుతో ఇనామ్ భూమిగా ఉంది. కానీ ఆయన ఏ రోజు ఆ భూమిని సాగు చేయలేదు. సర్వే నంబర్ 30 పరిధిలో 83.20 ఎకరాల శిఖం భూమి ఉంది. ఇంకా కొండలు, మైదానాలు పడావు భూములు 384 ఎకరాలున్నాయి. గ్రామ పరిధిలో 6.08 ఎకరాలు, శ్మశానం కోసం 0.17 ఎకరాలు, రోడ్లు 6.08 ఎకరాలు, రైతులు సాగులో ఉన్న భూమి 242.07 ఎకరాలుగా ఉంది. అంటే మొత్తం భూమిలో సాగులో ఉంది 242.07 ఎకరాలుగా ఉంది. మిగతా 480.13 ఎకరాల భూమి సాగుకు అనుకూలంగా లేవు. మిగతా భూములు ప్రస్తుతం ఎవరి అధీనంలోను లేవు. కాగా, 1954–55 రెవెన్యూ రికార్డులో ఇనామ్‌దార్ల పేరుతో ఎలాంటి రికార్డులు లేవు. కేవలం కొందరు గ్రామస్తులు సాగు చేస్తున్న వారి వివరాలు మాత్రమే ఉన్నాయి.



సుల్తాన్‌పూర్ ఇనామ్ భూములుగా చెబుతున్న భూముల్లో స్థానికంగా ఉంటున్న పేదలు సాగు చేసుకుంటుండగా అప్పట్లో రెవెన్యూ శాఖ అధికారులు తమ మెజిస్టీరియల్ అధికారాలతో అక్రమ ఓఆర్‌సీలు ఇచ్చారు. కొందరు రైతులకు

అక్రమాలకు రెవెన్యూ శాఖ కారణమా!

అప్పటి ఆర్డీవో 1986లో 432.25 ఎకరాలు, 1987లో 83.27 ఎకరాలకు ఆక్యూపేషన్ రైట్ సర్టిఫికెట్లు ఇచ్చారు. వారు ఆ భూమిని నారాయణరావుకు, రాజన్న లోహడే, చాయ లోహడేలకు విక్రయించారు. వివాదాస్పద రియల్ ఎస్టేట్ వ్యాపారి నారాయణరావు వ్యవహారంపై అసెంబ్లీలో హౌజ్‌కమిటీ ఏర్పాటు కాగా అప్పట్లో ఆ కమిటీ సూచనల మేరకు సుల్తాన్‌పూర్ ఓఆర్‌సీ వ్యవహారాన్ని తేల్చాలని 1993లో సీసీఎల్‌ఏగా ఉన్న మహంతికి అప్పగించారు. ఆయన అవి తప్పుడు ఓఆర్‌సీలని తేల్చేశారు. మహంతి సూచనల మేరకు 1984లో అప్పటి జిల్లా జాయింట్ కలెక్టర్ 432.25 ఎకరాలకు సంబంధించిన భూముల ఓఆర్‌సీ సర్టిఫికెట్లను రద్దు చేశారు. కానీ 83.27 ఎకరాల భూమికి సంబంధించిన ఓఆర్‌సీలను మాత్రం కొనసాగించారు.

పట్టించుకోని రెవెన్యూ అధికారులు

వివాదాస్పద భూముల్లో వెంచర్ వేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేసినా రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. కొండలపై రాత్రింబవళ్లు జేసీబీలతో మట్టి పోసి రోడ్లు వేసినా స్పందన లేదు. విచిత్రం ఏమిటంటే అదే సర్వే నంబర్‌లోని భూమిలో తాజాగా బై నంబర్లు ఉన్న భూములకు రిజిస్ట్రేషన్లు కూడా చేశారు. అక్రమ ఓఆర్‌సీ పేర్లతో క్రయవిక్రయాలు జరుగుతున్నా రెవెన్యూ అధికారులు నోరుమెదపడం లేదు.

వినాశనమే..

ఈ భూ వ్యవహారాన్ని రామచంద్రాపురానికి చెందిన అధికార పార్టీకి చెందిన స్థానిక నేత కీలక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకవెళ్లి క్రయవిక్రయాలకు ప్లాన్ వేశారని ఆ పార్టీకి చెందిన నేతలే చెబుతున్నారు. కీలక ప్రజాప్రతినిధులకు నగదు రూపంలో లబ్ధి చేకూర్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారని సమాచారం. వివాదాస్పద ప్రభుత్వ భూమిలో ఓ మసీదును కూడా నిర్మించారు. అలాగే ఆ భూములకు విద్యుత్ శాఖ విద్యుత్ సరఫరా కూడా చేస్తున్నారు. అక్రమ వెంచర్‌కు విద్యుత్ కనెక్షన్‌లు కూడా ఆగమేఘాల మీద మంజూరు చేశారు.



సుల్తాన్‌పూర్‌లో ప్రభుత్వభూమిలో వెంచర్

హైకోర్టులో కేసులు

రెవెన్యూ అధికారుల ఉత్తర్వులపై ఎస్ వినోద్ కుమార్, మరో తొమ్మిది మంది హైకోర్టులో 2001లో కేసు వేశారు. మొత్తం 432.25 ఎకరాలకు తమకు పట్టా ఇవ్వాలని తాము ఆ భూమిని కొనుగోలు చేశామని చెబుతూ కేసు వేశారు. డబ్ల్యూపీ 23718/01 నంబర్ తో హైకోర్టులో అది నేటికీ పెండింగ్‌లో ఉంది. రాజన లోహడే, ఛాయ లోహడే సతీమణి 96.20 ఎకరాలు తమకు ఇవ్వాలంటూ డబ్ల్యూపీ నంబర్‌తో 23843/01 మరో కేసు వేశారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తదితరులు

గడువులోగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి: కలెక్టర్

సంగారెడ్డి జోన్: గడువులోగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని, ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్‌తోపాటు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 3.17 లక్షల కుటుంబాలు దరఖాస్తులు చేసుకున్నాయని మంత్రి దృష్టికి తెచ్చారు. ఇప్పటికే జిల్లాలో సర్వేయర్లను ఏర్పాటు చేసి కుటుంబాల వివరాలను సేకరిస్తున్నట్లు వివరించారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో ఒక వార్డులో ప్రయోగాత్మకంగా సర్వే కూడా జరిగిందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలలో గ్రేటర్ హైదరాబాద్ పరిధి పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో సర్వేయర్లను అదనంగా నియమించినట్లు వెల్లడించారు. మొబైల్ యాప్‌లో ఫొటోలను పీడీఎఫ్ మోడ్‌లో అప్లోడ్ చేయడానికి కొంత ఎక్కువ సమయం పడుతున్నందున, దానిని జేపీఈజీ మోడ్‌లో మార్చితే బాగుంటుందని కలెక్టర్ తెలపటంతో ఈ మేరకు మొబైల్ ఆప్ అప్లికేషన్లో మార్పులు చేయిస్తామని మంత్రి చెప్పారు. గ్రూప్ 2 పరీక్షా ఏర్పాట్లపై వివరిస్తూ ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలో మొత్తం 15,218 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, 41 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, అదనపు ఎస్పీ సంజీవ్‌రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆ పనులు పునఃప్రారంభించాలి

మాజీమంత్రి హరీశ్‌రావు డిమాండ్

సంగారెడ్డి జోన్: గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని, వెంటనే ఆ పనులను పునఃప్రారంభించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, నాయకులతో కలసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి 9 అంశాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సంగారెడ్డి, నారాయణఖేడ్, అందోల్, జహీరాబాద్ ప్రాంతాల్లోని రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు బసవేశ్వర, సంగమేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్‌ను ప్రారంభించారన్నారు. ప్రస్తుతం ఆ పనులు నిలిపివేశారని యుద్ధప్రాతిపదికన ప్రారంభించి సాగునీరు అందించాలని కోరినట్లు తెలిపారు. జిల్లాలోని రైతులకు రుణమాఫీ డబ్బులు తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని 1,073 చెరువులు, కుంటలలో ఉచితంగా చేపపిల్లలను వదలాల్సి ఉండగా కేవలం 79 చెరువులు, కుంటలలోనే చేపపిల్లలు వదిలారని చెప్పారు. చెరువులు, నీటి కుంటలలో పూర్తిగా చేపపిల్లలను వదలాలన్నారు. రెండో విడత గొర్రె పిల్లలను పంపిణీ చేయాలన్నారు. సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గాలలో ఎస్‌డీఫ్, ఎమ్ఆర్ఆర్ ద్వారా మంజూరు చేసిన పనులు రద్దు చేశారని, వాటిని తిరిగి పునఃప్రారంభించాలని కోరారు. సంగారెడ్డి, సదాశివపేటలో వెజ్, నాన్ మార్కెట్ నిలిచిపోయిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, నాయకులు మామిళ్ల రాజేందర్, మనోహర్‌గౌడ్, కొండల్‌రెడ్డి, మందుల వరలక్ష్మి, నాగరాజుగౌడ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న హరీశ్‌రావు, ఎమ్మెల్యే చింతా

ఐఐటీహెచ్‌లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్



ఐఐటీహెచ్‌లో హ్యాకథాన్ నిర్వహిస్తున్న దృశ్యం

సాక్షిప్రతినిధి, సంగారెడ్డి : వ్యవసాయ రంగానికి సంబంధించిన సాంకేతికతలో నూతన ఆవిష్కరణలే లక్ష్యంగా హైదరాబాద్ ఐఐటీలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ బుధవారం ప్రారంభమైంది. వ్యవసాయ ఉత్పత్తులకు, మార్కెటింగ్ సదుపాయాలకు సంబంధించిన మొబైల్ యాప్, పంటలను ఆశించే చీడపీడలను ముందుగానే గుర్తించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ, అధిక దిగుబడులు సాధించేలా ఎరువుల వినియోగం తదితర అంశాలపై ఈ హ్యాకథాన్ చేపట్టారు. దేశవ్యాప్తంగా 51 కేంద్రాల్లో చేపట్టిన ఈ హ్యాకథాన్‌కు ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లు వర్చువల్‌గా హాజరయ్యారని ఐఐటీహెచ్ వర్గాలు బుధవారం ఓ ప్రకటనలో తెలిపాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ఏఆర్ఎం డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ...గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకన్నారు. ఆధునిక సాంకేతికత, నూతన ఆవిష్కరణల ఫలాలు వ్యవసాయ రంగానికి అందితేనే వికసిత భారత్ కల సాధ్యమవుతుందని తెలిపారు. ఇందుకు యువత ప్రేరేపితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ సైన్స్ ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస్‌దేశాయ్, ఐఐటీహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ హ్యాకథాన్ గురువారం సాయంత్రం వరకు కొనసాగుతుందని ఐఐటీహెచ్ వర్గాలు తెలిపాయి.



భగవద్గీత అందుకున్న టీచర్లు, విద్యార్థులు

విద్యార్థులకు భగవద్గీత పంపిణీ

నారాయణఖేడ్: గీతాజయంతిని పురస్కరించుకుని బుధవారం శివశక్తి సంస్థ ఆధ్వర్యంలో ఖేడ్ పట్టణంలోని విజ్ఞాన్ టాలెంట్ స్కూల్‌లో ఉపాధ్యాయులు విద్యార్థులకు భగవద్గీతను పంపిణీ చేశారు. ప్రతీ హిందువు విధిగా భగవద్గీత పఠనం చేయాలని శివశక్తి ఖేడ్ డివిజన్ ఇన్‌చార్జ్ శివాజీ ఈ సందర్భంగా కోరారు. కరస్పాండెంట్ సురేశ్‌గౌడ్, ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, సంస్థ బాధ్యులు అఖిల్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై పటిష్ట నిఘా

నారాయణఖేడ్: జిల్లాలో ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకుంటున్నా, గంజాయిసాగు, అక్రమ రవాణాపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి నిరోధించాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేశ్ సూచించారు. నారాయణఖేడ్ డివిజన్ కార్యాలయంలో బుధవారం డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు, ట్రైనీ ఎస్ఐలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలు కూడా మాదకద్రవ్యాలు, గంజాయిపై సమాచారం అందిస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఎస్–నాబ్ (సంగారెడ్డి జిల్లా నార్కోటిక్ అనాలిసిస్ బ్రాంచ్) నంబరు 8712656777 కు కాల్ చేసి గానీ వాట్సాప్ ద్వారా గానీ సమాచారం అందించాలని సూచించారు. పోలీసు సిబ్బంది దూర ప్రాంతాలనుంచి ప్రయాణాలు చేయకుండా తాము విధులు నిర్వర్తిస్తున్న హెడ్‌క్వార్టర్‌లోనే 24గంటల పాటు అందుబాటులో ఉండాలన్నారు. ఈనెల 14న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌లో సబ్‌డివిజన్ నుంచి వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ కుదిరేలా చూడాలని ఎస్‌హెచ్‌వోలకు సూచించారు.

సందేహాలు నివృతి చేసుకోండి

శిక్షణలో ఉన్న ట్రైనీ ఎస్ఐలు ప్రాథమిక శిక్షణలో ప్రతీ విషయాన్ని ప్రాక్టికల్‌గా దగ్గరుండి చూసి నేర్చుకోవాలని ఎస్పీ సూచించారు. ఏ కేసులో ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలనే అంశాలను సీనియర్ అధికారుల నుంచి ప్రత్యక్షంగా చూసి నేర్చుకోవాలని తెలిపారు. ఎలాంటి సందేహాలు ఉన్నా అనుభవజ్ఞులైన సీనియర్ అధికారులను అడిగి తెలుసుకోవాలని, అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ సమర్థవంతంగా శిక్షణను పూర్తి చేసుకోవాలన్నారు.

చెక్ పోస్ట్ నిర్మాణం పరిశీలించిన ఎస్పీ

నాగల్ గిద్ద మండలం మోర్గి చెక్‌పోస్ట్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ చెక్‌పోస్ట్ భవనాన్ని సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేశ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. భవన నిర్మాణంకు సంబంధించిన సలహాలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ సాయిలు పాల్గొన్నారు. నారాయణఖేడ్ సర్కిల్ కార్యాలయాన్ని సైతం ఎస్పీ పరిశీలించి సర్కిల్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలతో సమీక్ష నిర్వహించారు.



నాగల్‌గిద్ద అవుట్ పోస్టు పరిశీలిస్తున్న ఎస్పీ రూపేశ్

చుట్టపుచూపుగా ఎంఎంటీఎస్

అస్తవ్యస్తంగా ప్రజా రవాణా

- రోడ్డు వెడల్పు పనులతో తప్పని ఇబ్బందులు
- ఎంఎంటీఎస్ సర్వీస్‌లను పెంచాలంటున్న స్థానికులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ట్రాఫిక్ సమస్యలతో నిత్యం జిల్లావాసులకు సకాలంలో గమ్యానికి చేరలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పటాన్‌చెరు, రామచంద్రాపురం, అశోక్‌నగర్, లింగంపల్లి చౌరస్తాలో నిత్యం ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారులు, ప్రయాణికులకు నరకయాతన పడుతున్నారు. దాంతో హైదరాబాద్ నగరానికి వెళ్లేందుకు రామచంద్రాపురం నుంచి ఎంఎంటీఎస్ రైలు సర్వీస్‌లను పెంచాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రామచంద్రాపురం పట్టణంలోని రైల్వేస్టేషన్ జాతీయరహదారిని ఆనుకుని ఉండటంతో జిల్లా వాసులు ఎంఎంటీఎస్ రైలు సేవలను ఉపయోగించుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

అస్తవ్యస్తంగా ప్రజారవాణా వ్యవస్థ...

జిల్లా వాసులు హైదరాబాద్ నగరానికి వెళ్లాలంటే పటాన్‌చెరు, రామచంద్రాపురం మీదగా వెళ్లాల్సి ఉంటుంది. ఉదయం, సాయంత్ర సమయంలో బస్సులు, వాహనాలు లింగంపల్లి, పటాన్‌చెరులో నిత్యం గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లో ఉండిపోవాల్సిన పరిస్థితి నేలకొంది. దాంతో ప్రయాణికులు సకాలంలో గమ్యానికి చేరుకోలేకపోతున్నారు. అత్యవసర సేవలు అందించే అంబులెన్స్‌లు సైతం ట్రాఫిక్ చిక్కులు తప్పడంలేదు. దాంతో ఎంఎంటీఎస్ రైలు సర్వీసులను ఉపయోగించుకుందామంటే లింగంపల్లి రైల్వేస్టేషన్‌కు సైతం ఈ ట్రాఫిక్ నుంచే వెళ్లవాల్సిన పరిస్థితి నెలకొంది.

తప్పని ఇబ్బందులు

రామచంద్రాపురం పట్టణంలో రైల్వేస్టేషన్ ఉన్నప్పటికీ ప్రజలకు ఎలాంటి ఉపయోగంలేదు. ట్రాఫిక్‌ను తప్పించుకునేందుకు జిల్లా, స్థానిక ప్రజలు హైదరాబాద్ నగరానికి వెళ్లేందుకు ఎంఎంటీఎస్ రైలును ఉపయోగించుకుందామన్న ఇక్కడి నుంచి ఎంఎంటీఎస్ రైలు సర్వీసులు లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. రామచంద్రాపురం, బీడీఎల్ కాలనీ, తెల్లాపూర్‌లో రైల్వేస్టేషన్‌లు అలంకారప్రాయంగా మారాయి. ఈస్టేషన్‌లను ఎంఎంటీస్ రైలుకు పార్కింగ్‌గా వాడుకోవడం విశేషం. రామచంద్రాపురం నుంచి 5కిలోమీటర్ల దూరంలోని లింగంపల్లి రైల్వేస్టేషన్‌కు వెళ్లి ఎంఎంటీఎస్ రైలు ఎక్కుదామనుకున్నా అక్కడి వెళ్లేందుకు ట్రాఫిక్‌లో కనీసం 20నిమిషాల సమయం పడుతుంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఎంఎంటీఎస్ సర్వీస్‌లను పెంచండి

ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు రామచంద్రాపురం నుంచి ఎంఎంటీఎస్ రైలు సర్వీస్‌లను పెంచాలని జిల్లా వాసులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రామచంద్రాపురంలోని రైల్వే స్టేషన్ జాతీయరహదారిని ఆనుకుని ఉండటం వలన ఎంఎంటీఎస్ సర్వీసులు పెరిగితే ట్రాఫిక్ సమస్యలు లేకుండా సకాలంలో గమ్యానికి చేరుకోవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

రోజూ తిప్పలే..

రోడ్డు మార్గంలో హైదరాబాద్‌కు వెళ్లాలంటే ట్రాఫిక్ సమస్య తప్పడంలేదు. సకాలంలో గమ్యానికి చేరుకునే ప్రజారవాణ వ్యవస్థ లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు సకాలంలో వారి గమ్యానికి చేరేవిధంగా రవాణా వ్యవస్థను ప్రభుత్వం అభివృద్ధి చేయాలి.

ఎండీ. అరఫ్, కార్మికుడు



జిల్లా వాసులకు ఉపయోగం



రామచంద్రాపురం పట్టణంలో రైల్వేస్టేషన్ ఉన్నప్పటికి ప్రజలకు ఏలాంటి ఉపయోగంలేదు. ఎంఎంటీఎస్ సర్వీస్‌లను పెంచాలని కోరుతున్న ఎవరు పట్టించుకోవడంలేదు. ఈరైల్వే స్టేషన్ జాతీయరహదారిని ఆనుకోని ఉండటం తో ఎంఎంటీఎస్ సర్వీస్‌లను పెంచడం వలన జిల్లా వాసులు రైల్వే సేవలను ఉపయోగించుకుంటారు.

– కుమార్, ఉద్యోగి, రామచంద్రాపురం

అధికారుల దృష్టికి తీసుకువెళ్లా



రామచంద్రాపురం పట్టణంలోని లింగంపల్లి చౌరస్తాలో నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరాను. రామచంద్రాపురం నుంచి ఎంఎంటీఎస్ రైలు సర్వీసులను పెంచాలని గతంలో అనేకమార్లు రైల్వే ఉన్నత అధికారులను కలసి విజ్ఞప్తి చేశాను.

గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్యే

క్లుప్తంగా

అక్రమ నిర్మాణాలు కూల్చివేత



నిర్మాణాలను తొలగిస్తున్న ఆర్‌ఐ

జిన్నారం (పటాన్‌చెరు): జిన్నారం మండలం కాజీపల్లి పరిధిలోని సర్వే నంబర్ 181లో అక్రమ నిర్మాణాలను బుధవారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదులు వచ్చాయి. అట్టి నిర్మాణాలను కూల్చివేయాలని తహసీల్దార్ భిక్షపతి ఆర్‌ఐ జయప్రకాశ్ నారాయణను ఆదేశించారు. అక్రమంగా నిర్మించిన బేస్‌మెంట్ కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

వర్గల్(గజ్వేల్): వర్గల్ మండలం నాచారం శివారులో పేకాట స్థావరంపై బుధవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేశారు. గౌరారం ఎస్‌ఐ కరుణాకర్‌రెడ్డి కథనం మేరకు.. నాచారం శివారులో కొందరు పేకాట ఆడుతున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో వారు గౌరారం పోలీసులతో కలిసి దాడి చేశారు. పేకాటలో నిమగ్నమైన కొత్తపల్లి వెంకటేశ్, కొట్టాల లక్ష్మణ్, రాజపేట నాగులుగౌడ్, కలకుంట్ల దుర్గయ్య, మహమ్మద్ షఫీలను అదుపులోకి తీసుకోగా, చాప సత్యనారాయణ పరారయ్యాడు. వారి నుంచి రూ. 20,450 నగదు, 4 మొబైల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

అత్యాచారయత్నం కేసులో..

ఐదేళ్ల జైలు, రూ.11 వేలు జరిమాన

హవేళిఘణాపూర్(మెదక్) : ఇంట్లో ఒంటరిగా ఉన్న ఓ వివాహితపై అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తికి అడిషనల్ జిల్లా సెషన్ జడ్జి లక్ష్మీశారద జైలు శిక్షతోపాటు జరిమానా విధించారు. హవేళిఘణాపూర్ ఎస్‌ఐ సత్యనారాయణ కథనం మేరకు.. మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామానికి చెందిన కొల్లూరి కిరణ్ అదే గ్రామానికి చెందిన ఓ మహిళ ఇంటిపై నుంచి ఇంట్లోకి దూరాడు. దీంతో ఆమె కేకలు వేయగా చుట్టుపక్కల వారు వచ్చి పట్టుకొని పోలీసులకు అప్పగించారు. మహిళతోపాటు రెండేళ్ల బాలుడిని కొట్టి అత్యాచారయత్నానికి పాల్పడినట్లు 2019 జనవరి 7న హవేళిఘణాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారణ కొనసాగగా కిరణ్ నేరం రుజువు కావడంతో జడ్జి లక్ష్మీశారద ఐదేళ్ల జైలు శిక్షతోపాటు రూ.11వేల జరిమాన విధించినట్లు తెలిపారు.

చదువుతోపాటు క్రీడలూ ముఖ్యమే..

– అంతర్జాతీయ క్రీడాకారిణులు పూజాజాదవ్, వైష్ణవి



బహుమతులు అందజేస్తున్న పూజా జాదవ్

సిద్దిపేటఅర్బన్: చదువుతోపాటు క్రీడలూ చాలా ముఖ్యమని, చిన్నతనం నుంచే క్రీడల్లో నైపుణ్యం సాధించి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని అంతర్జాతీయ సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణులు పూజా జాదవ్, వైష్ణవి పిలుపునిచ్చారు. కేంద్రీయ విద్యాలయంలో బుధవారం నిర్వహించిన క్రీడా దినోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. యోగాసనాలు, నృత్య ప్రదర్శనతో విద్యార్థులు అలరించారు. పిరమిడ్ ఆకృతిలో విద్యార్థులు చేసిన విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విజేతలకు పూజాజాదవ్, వైష్ణవి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సూర్యప్రకాశ్, పీఈటీలు భూమయ్య, రాజు, ఉపాధ్యాయులు సిమ్రన్, రింకీ, పంకజ్, మండల్ తదితరులు పాల్గొన్నారు.



చెరుకు ఫ్యాక్టరీ వద్ద చెరుకు బండ్లు



ఎడ్ల బండ్ల ద్వారా చెరుకు తరలిస్తున్న గిరిజన కూలీలు



భోజనం చేస్తున్న గిరిజనులు



కునుకు తీస్తున్న వ్యక్తి

శ్రమైక జీవన సౌందర్యం...

చెరుకు క్రషింగ్ ప్రారంభం కావటంతో ఎడ్లబండ్ల ద్వారా చక్కెర ఫ్యాక్టరీకి చెరుకు తరలిస్తున్నారు. వారి వంతు వచ్చే వరకు అక్కడే వేచి ఉంటున్నారు. వెంట తెచ్చుకున్న సద్ది రొట్టెలతో కడుపు నింపుకుంటున్నారు. ఒక్కోసారి చెరుకు బండి ఖాళీ కావటం ఆలస్యం అవుతుండటంతో అక్కడే చిన్నపాటి కునుకు తీస్తున్నారు. తమ ఎద్దులకు సైతం ఇబ్బంది కలగకుండా సమయానికి గడ్డి వేస్తూ, నీళ్లు తాగిస్తున్నారు.

సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి

వీడని గ్రహణం



హుస్నాబాద్‌లో అసంపూర్తిగా డబుల్ బెడ్రూం ఇళ్లు

- హుస్నాబాద్‌లో అటకెక్కిన డబుల్ బెడ్రూం ఇళ్లు
- పట్టాలు ఇచ్చినా పూర్తికాని నిర్మాణాలు
- కొత్త ప్రభుత్వం వచ్చినా తీరని సొంతింటి కల
- ఇంతలోనే ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు స్వీకరణ
- లబ్ధిదారుల్లో ఆందోళన

హుస్నాబాద్: కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా నేటికి పేద ప్రజల సొంతింటి కల తీరడం లేదు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కొంత మంది లబ్ధిదారులు పట్టాలు తీసుకొని గృహ ప్రవేశం చేశారు. మరికొంత మందికి పట్టాలు ఇచ్చిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయలేదు. కొత్త ప్రభుత్వంలోనైనా ఇళ్లను పూర్తి చేసి ఇస్తారమో అని లబ్ధిదారులు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు స్వీకరించడంతో డబుల్ బెడ్రూంలను గాలికి వదిలేసినట్లే అయ్యింది.

హుస్నాబాద్ పట్టణంలో మొదటి విడుత 160 డబుల్ బెడ్రూం ఇళ్లు, రెండో విడుత 400 ఇళ్లు మంజూరు చేసింది. పట్టణ శివారులో జీ ప్లస్ టూ పద్ధతిన ఇళ్లు నిర్మించారు. ఎన్నో ఏళ్ల సొంతింటి కల నెరవేరిందని సంతోష పడుతున్న లబ్ధిదారులకు ఆ కల.. కలగానే మిగిలిపోతుంది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఇళ్ల మంజూరు కోసం లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా 1426 వచ్చాయి. మొత్తం 560 ఇళ్లకు గాను 264 ఇళ్లు పూర్తి చేశారు. వీటిని డ్రా పద్ధతిన లబ్ధిదారులను ఎంపిక చేశారు. మరో 80 ఇళ్లు స్లాబ్ వరకు పూర్తి చేయగా, మరికొన్ని ప్రారంభించలేదు.

ఆర్భాటంగా పట్టాల పంపిణీ

డబుల్ బెడ్రూం ఇళ్లను 2023, మే 5వ తేదీన మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చారు. పట్టాలు అందుకున్న వారిలో కొందరు గృహ ప్రవేశం చేయగా, మరి కొందరు పట్టాలు తీసుకున్నా ఇళ్లు పూర్తి కాకపోవడంతో ఎప్పుడు పూర్తవుతాయా అని ఎదురు చూస్తున్నారు. నెల నెలా వేలల్లో ఇంటి అద్దె కడుతున్నామని, ఇళ్లు వచ్చిన తర్వాత కూడా అద్దె కష్టాలు తీరడం లేదని వాపోతున్నారు. అలాగే గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులు 20 కుటుంబాలకు ఇక్కడి డబుల్ బెడ్రూం ఇళ్లలోనే తాత్కాలికంగా వసతి కల్పించారు.

తెరపైకి ఇందిరమ్మ ఇళ్లు

అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందా లేదా అన్నది లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా సొంత జాగా ఉన్నవారికే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించింది. దరఖాస్తులను సైతం స్వీకరించింది. ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం అధికారులు సర్వే చేస్తున్నారు. గతంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లకు నిధులు విడుదల విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి క్లారిటీ లేదు. లక్కీ డ్రా ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తారా, డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి ఇస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

త్వరగా పూర్తి చేయాలి



గత ప్రభుత్వం డబుల్ ఇల్లు మంజూరు చేసి పట్టా కూడా ఇచ్చింది. పట్టాలు తీసుకున్న వారిలో కొందరికి ఇళ్లు కేటాయించారు. మరి కొంత మందికి ఇళ్లు పూర్తి కాకుండానే పట్టాలు ఇచ్చారు. అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. ఇంటి అద్దె చెల్లించలేని పరిస్థితి ఉంది. కొత్త ప్రభుత్వం పైన ఎన్నో ఆశలు పెట్టుకున్నాం. ఇళ్లను త్వరగా పూర్తి చేసి మాకు న్యాయం చేయాలి.

– జెరిపోతుల సునీత, హుస్నాబాద్

దారికాచిన మృత్యువు

- వాగులో పడి ఇంటర్ విద్యార్థి మృతి
- తండ్రితో కలిసి పొలం వద్ద నారు పోయడానికి వెళ్లిన రేవంత్
- ప్రధాన దారిలో కాకుండా షార్ట్‌కట్‌లో సైకిల్‌తో ఇంటికెళ్తుండగా ప్రమాదం
- పొట్లపల్లి గ్రామంలో విషాదం



రేవంత్ (ఫైల్)

హుస్నాబాద్‌రూరల్: వాగులో పడి ఇంటర్మీడియట్ విద్యార్థి మృతి చెందిన ఘటన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు.. పొట్లపల్లి గ్రామానికి చెందిన రంగు సరోజన, సంపత్ దంపతులకు కుమారుడు రేవంత్(17), కూతురు ఉన్నారు. రేవంత్ హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం వ్యవసాయ బావి దగ్గర నారు పని ఉండటంతో మొలకలు చల్లెందుకు తండ్రికి తోడుగా వెళ్లాడు. మొలకలు అలికే పని పూర్తి కావడంతో తండ్రి కుమారుడిని ఖాళీ సంచులు ఇచ్చి సైకిల్ తీసుకొని ఇంటికెళ్లమన్నాడు. కనుచూపు మేర వెళ్లే వరకు కుమారుడిని గమనించిన తండ్రి కుల వృత్తి పని కల్లు గీసేందుకు తాళ్లకు వెళ్లాడు. పని ముగించుకొని ఇంటికెళ్లిన సంపత్‌కు ఇంటి వద్ద కుమారుడు కనిపించలేదు. ఊరంతా గాలించినా, బావికి వచ్చిన దారిలో వెతికినా ఆచూకీ లభించలేదు. కుమారుడు లేకుండా రాత్రి నిద్రపోని తల్లిదండ్రులు పొద్దున లేవగానే బావి వద్దకు వెళ్లే పక్కన మరోసారి గాలించే క్రమంలో వాగులో రేవంత్ తెచ్చిన సంచులు, చెప్పులు కనిపించాయి. పెద్ద కర్ర సాయంతో నీటిలో వెతుకగానే రేవంత్ సైకిల్ బయటకొచ్చింది. అందులోనే కొడుకు ఉన్నాడని గాలించడంతో మృతదేహం లభ్యమైంది. రేవంత్ ఇంటికి మెయిన్ దారి గుండా వెళ్లకుండా షార్ట్ కట్ దారిలో వెళ్తూ వాగు దాటే క్రమంలో మునిగిపోయి ఉంటాడని గ్రామస్తులు భావిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని హుస్నాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తండ్రి సంపత్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

జాతీయ స్థాయిలో రాణించాలి



విద్యార్థులకు టీషర్టులను అందజేస్తున్న నర్సారెడ్డి

డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి

మర్కుక్(గజ్వేల్): విద్యార్థులు క్రీడా పోటీల్లో ప్రతిభను చాటుతూ జాతీయ స్థాయిలో రాణించాలని డీసీసీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మర్కుక్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్రీడల ద్వారా మానసికోల్లాసంతోపాటు శారీరక దారుఢ్యం కలుగుతుందన్నారు. క్రీడా పోటీలు తమలోని ప్రతిభను చాటుకునేందుకు ఎంతగానో దోహదపడుతాయన్నారు. క్రీడాకారులు గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయిలో రాణించి ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని, పాఠశాలల్లో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మొదటి రోజు నిర్వహించిన పలు పోటీల్లో విద్యార్థులు సత్తా చాటారు. వాలీబాల్ పోటీల్లో మర్కుక్(ప్రథమ), శివారు వెంకటాపూర్(ద్వితీయ స్థానం), కబడ్డీలో పాములపర్తి (ప్రథమ), కాశిరెడ్డిపల్లి (ద్వితీయ స్థానం), ఖోఖోలో యూసుఫ్‌ఖాన్‌పల్లి(ప్రథమ), భావనందాపూర్(ద్వితీయ) స్థానంలో నిలిచాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కృష్ణ బహుమతులకు స్పాన్సర్ చేయగా, ఫుడ్ స్పాన్సర్ చేసిన మల్లేశ్ గౌడ్‌కు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కనకయ్యగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశ్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, ఎంపీడీవో అఫ్జల్ ఉద్దీన్, ఎంఈవో వెంకట్‌రాములు, మాజీ ఎంపీటీసీ కృష్ణ పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతి

బైక్ చెట్టును ఢీకొట్టడంతో..



యాదయ్య (ఫైల్)

ములుగు(గజ్వేల్) :బైక్ అదుపుతప్పి చెట్టు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన ములుగు మండలం వంటిమామిడి నుంచి క్షీరసాగర్‌కు వెళ్లే రోడ్డులో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. క్షీరసాగర్ గ్రామానికి చెందిన కాయితి యాదయ్య(52) స్కూటీపై వంటిమామిడి నుంచి క్షీరసాగర్‌కు వెళ్తున్నాడు. మార్గమధ్యలో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన చెట్టును ఢీకొట్టాడు. దీంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై ములుగు పోలీసులు కేసు నమోదు చేశారు.

బైక్ ఢీకొని వ్యక్తి..

గజ్వేల్‌రూరల్: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సంగుపల్లిలో బుధవారం చోటు చేసుకుంది. గజ్వేల్ పోలీసుల కథనం మేరకు.. సంగుపల్లికి చెందిన బడె ఎల్లయ్య(78) రోడ్డు డివైడర్ మధ్యలో ఉన్న చెట్లకు నీళ్లు పెట్టేందుకు నడుచుకుంటూ వెళ్తున్నాడు. చేగుంట నుంచి గజ్వేల్ వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న గుమ్మడి జయపాల్ ఎల్లయ్యను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఎల్లయ్యకు తీవ్ర గాయాలై మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

బైక్ పైనుంచి పడి యువకుడు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. రామచంద్రాపురం పట్టణానికి చెందిన రమేశ్(25) తన మిత్రుడితో కలిసి బుధవారం బైక్‌పై లింగంపల్లి నుంచి పటాన్‌చెరు వైపు వెళ్తున్నాడు. రామచంద్రాపురం పట్టణంలోని నాగులమ్మ ఆలయం వద్ద జాతీయ రహదారిపై బైక్‌పై నుంచి కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో రమేశ్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు.

బైక్ ఢీకొని వ్యక్తి ..

సిద్దిపేటఅర్బన్: బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన సిద్దిపేట అర్బన్ మండలంలో చోటు చేసుకుంది. త్రీటౌన్ పోలీసుల కథనం మేరకు.. పొన్నాల గ్రామానికి చెందిన కొత్తపల్లి శ్రీహరి (40) బంధువుల ఇంటికి వెళ్లడానికి మంగళవారం రాత్రి గాంధీనగర్ స్టేజీ వద్ద రాజీవ్ రహదారి దాటి నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో దుద్దెడ మధిర సెలంపునకు చెందిన చిలుముల రమేశ్ మద్యం మత్తులో బైక్ నడుపుతూ శ్రీహరిని ఢీకొట్టగా తీవ్రగాయాల పాలయ్యాడు. స్థానికులు 108 ద్వారా సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. మృతుడి భార్య రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేసి వ్యక్తి మృతికి కారణమైన రమేశ్‌ను సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికి తీసుకువెళ్లి రక్త నమూనాలు సేకరించినట్లు తెలిపారు.

లారీ బైక్ ఢీ: యువకుడికి గాయాలు

మిరుదొడ్డి(దుబ్బాక): లారీ, బైక్ ఢీకొన్న ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని ధర్మారంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. మిరుదొడ్డికి చెందిన నిఖిల్ రెడ్డి హబ్షీపూర్ నుంచి మిరుదొడ్డి వైపు బైక్‌పై వెళ్తున్నాడు. సిద్దిపేట నుంచి రాయాయంపేట వైపు లారీ వెళ్తుంది. ధర్మారం స్టేజీ సమీపంలోకి రాగానే ఎదురెదురుగా లారీ, బైక్ ఢీకొన్నాయి. బైక్ పూర్తిగా లారీ కిందికి చొచ్చుకెళ్లింది. ఈ ప్రమాదంలో నిఖిల్‌రెడ్డికి తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి..

సంగారెడ్డి : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పుల్కల్ ఎస్‌ఐ క్రాంతి పాటిల్ కథనం మేరకు.. సదాశివపేట మండల పరిధి సాయిజ్ నగర్ గ్రామానికి చెందిన షాబొద్దీన్ (44) వెల్డింగ్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పని నిమిత్తం మంగళవారం చౌటకూరు శివారుకు వచ్చాడు.రాత్రి బైక్‌పై గ్రామానికి వెళ్తుండగా చౌటకూరు అండర్ పాస్ వంతెన వద్ద మంగలి బాబు ట్రాక్టర్ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే 108లో సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందాడు.

మొన్న భార్య.. నేడు తండ్రి

– మూడు రోజుల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి

చిన్నశంకరంపేట(మెదక్): మూడు రోజుల వ్యవధిలో ఒకే కుటుంబానికి ఇద్దరు మృతి చెందడంతో ఆ కుటుంబీకులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మూడు రోజుల కింద భార్య చనిపోగా.. ఆమె మూడొద్దుల రోజు చెరువులో స్నానం చేస్తూ తండ్రి నీట మునిగి మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన నార్సింగి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నార్సింగి మండల కేంద్రంలో మూడు రోజుల కిందట వట్టెపు లక్ష్మీ, భర్త నాగరాజు నడుచుకుంటూ వెళ్తుండగా కారు ఢీకొట్టడంతో లక్ష్మీ అక్కడికక్కడే మృతి చెందింది. బుధవారం మూడు రోజుల దినం నిర్వహించేందుకు స్థానిక కాసం చెరువులో స్నానం చేసేందుకు కుటుంబీకులు వెళ్లారు. స్నానాలు చేసే క్రమంలో లక్ష్మీ మామ వట్టెపు దుర్గయ్య(70) ప్రమాదవశాత్తు చెరువులో మునిగిపోయాడు. సాయంత్రం చెరువులోని జేసీబీ గుంతలోంచి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి చిన్న కుమారుడు శంకర్ ఫిర్యాదు మేరకు నార్సింగి ఎస్‌ఐ అహ్మద్ మోహినొద్దీన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

బాలికపై లైంగిక దాడి

మెదక్ మున్సిపాలిటీ: అభం శుభం తెలియని మూడున్నరేళ్ల బాలికపై ఓ కామాంధుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటన మెదక్ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు.. పట్టణ శివారు పిల్లికొటాల్ డబుల్ బెడ్రూం రూమ్ కాలనీలో నివాసం ఉండే ఆటో డ్రైవర్ అబ్బాస్ (42) అజంపుర వీధిలో ఉండే బంధువుల ఇంటికి తరచూ వస్తుండేవాడు. వారి పక్కింట్లో ఉండే బాలికకు చాక్లెట్లు ఇచ్చి లోబరచుకొని లైంగిక దాడికి పాల్పడ్డాడు. చిన్నారి అనారోగ్యానికి గురికావడంతో తల్లిదండ్రులు ఆస్పత్రికి తరలించగా అసలు విషయం బయట పడింది. కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా భరోసా సెంటర్ అధికారులు బాలికకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా వాస్తవమేనని తేలింది. చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ నాగరాజు తెలిపారు.

వీడియో కాల్ మాట్లాడుతూ మహిళ ఆత్మహత్య

టేక్మాల్ (మెదక్): వీడియో కాల్ మాట్లాడుతూ వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన టేక్మాల్ మండలంలో బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఏఎస్‌ఐ తుక్కయ్య కథనం మేరకు.. పాపన్నపేట మండలం గాంధారి పల్లి గ్రామానికి చెందిన లావణ్య(38)ను టేక్మాల్ మండలం కోరంపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్‌తో 20 ఏళ్ల కిందట వివాహం జరిపారు. 10వ తేదీన మధ్యాహ్నం ఓ వ్యక్తితో వీడియో కాల్ మాట్లాడుతూ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. చుట్టుపక్కల వారి ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వీడియో కాల్ మాట్లాడిన వ్యక్తిపై తగు చర్యలు తీసుకోవాలని మృతురాలి అన్న కాశీనాథం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

మార్కెట్ మేళా.. విద్యార్థులు భళా



కూరగాయలు విక్రయిస్తున్న విద్యార్థులు

గజ్వేల్‌రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో గల సెయింట్ మేరీస్ విద్యానికేతన్‌లో బుధవారం ప్రీ ప్రైమరీ విద్యార్థులు రైతు బజార్‌పై భారీ మార్కెట్ మేళా నిర్వహించగా ఆకట్టుకుంది. మేళాలో విద్యార్థులు పండ్లు, కూరగాయలు, స్వీట్స్, గాజులు, చెప్పులు, బేకరీలో లభించే ఆహార పదార్థాలు, పానీపూరి, పప్పు దినుసులు, మొక్కజొన్న కంకులు, బొమ్మలు, బట్టలు, బట్టలు, బ్యూటీ పార్లర్ వస్తువులు, కూల్ డ్రింక్స్, పుస్తకాలు, పెన్సిళ్లు, కిరాణా సామగ్రిని విక్రయించగా హైస్కూల్ కరస్పాండెంట్ ఇన్నారెడ్డితోపాటు ఉపాధ్యాయులు కొనుగోలు చేశారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ..పిల్లలకు నిత్యావసరాలపై అవగాహన కల్పిస్తూ ప్రతిరోజు మనం వినియోగించే ఆహార పదార్థాలు, వస్తువులపై తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆహార పదార్థాలను రైతులు పండించి మార్కెట్‌లో ఏ విధంగా విక్రయిస్తారనే విషయాలను విద్యార్థులకు తెలియజేశామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కాట రాయప్ప, డైరెక్టర్ థామస్‌రెడ్డి పాల్గొన్నారు.

మంజీరాలోకి ఫ్యాక్టరీ వ్యర్థాలా!

- మూటూర్ గ్రామ శివారులోని చక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యం దుశ్చర్య
- యాజమాన్యాన్ని నిలదీసిన గ్రామస్తులు



ఫ్యాక్టరీ నిర్వహకులతో వాగ్వివాదం చేస్తున్న అందోళన కారులు

రాయికోడ్(అందోల్): మండల పరిధిలోని మాటూర్ గ్రామ శివారులోని ఓ ప్రైవేటు చక్కెర పరిశ్రమ వ్యర్థ జలాలను మంజీర నదిలోకి వదలడంపై పరిసర గ్రామప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు చక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యానికి వ్యతిరేకంగా బుధవారం నిరసన తెలిపారు. వ్యర్థ జలాలను బాటిళ్ల ద్వారా తీసుకువచ్చి కంపెనీ ప్రతినిధులకు చూపించగా...అవి వ్యర్థ జలాలు కావని వర్షపు నీరని నిర్వాహకులు తప్పించుకోబోయారు. దీంతో గ్రామస్తులకు కంపెనీ ప్రతినిధులకు మధ్య వాగ్వాదం జరిగింది. జిల్లా ప్రజలకు మంజీర నది ద్వారానే తాగునీరు సరఫరా అవుతుందని వ్యర్థ జలాలతో మంచినీరు కలుషితమై ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవలే వ్యర్థ జలాలు తాగి ఒక గేదే, 3 మేకలు మృతి చెందాయన్నారు. ఇప్పటికైనా కాలుష్యనియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న కంపెనీ నిర్వాహకులపై చర్యలు తీసుకుని ప్రజల, పశువుల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ మేరకు డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాటూర్, రాఘవపూర్, ఖంజామాల్‌పూర్, ఇటికేపల్లి, తదితర గ్రామాలకు చెందిన ప్రజలు, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు టి.రాజు, మాజీ కో–ఆప్షన్ సభ్యుడు అబేర్ అలీ పాల్గొన్నారు.